# ఆషాఢమాసాన...

**అమ్మిశెట్టి భుజంగరావు**



ఆ రోజుతో జన్మభూమి కార్యక్రమాలు పూర్తి కావడంతో హాయిగా ఊపిరి పీల్చుకుంటూ ఇంటికి చేరిన మురళి అలసటతో మంచమ్మీద వాలిపోయాడు.

ఎంతకీ నిద్రరావడంలేదు. పైగా విపరీతంగా దాహం కూడా వేస్తోంది. మామూలు దాహం అయితే అసలు సమస్యే లేకపోను. కాని, ఇది -నిద్ర లేకుండా, నిద్రరాకుండా, నిద్రపోకుండా చేసే దాహం కావడంతో ఒకటే ఇదైపోతూ మంచమ్మీద అటు ఇటు దొర్లుతున్నాడు.

పెళ్ళై పట్టుమని పదిరోజులు కాలేదు. అప్పుడే ఏవో కొంపలంటుకుపోయినట్లు వచ్చేసింది ఆషాఢమాసం. కాదు... తన పాలిట ఆషాఢ భూతం!

ఈ నాల్గు రోజులు జన్మభూమి కార్యక్రమాల్లో తీరిక లేకుండా పాల్గొనడం వల్ల కాబోలు 'ఆ దాహం' గురించి అంతగా తెల్సిరాలేదు. అయితే మామూలు దాహం తీరకపోతే నోరు మాత్రమే స్ట్రైక్ చేస్తుందని 'ఆ దాహం తీరకపోతే మొత్తం బోడీయే స్ట్రైక్ చేస్తుందని ఇంతవరకు ప్రాక్టికల్‌గా తెలియని మురళిని...

వయస్సు ఆరాటపడ్తూ అల్లరిచేస్తోంది ఏదో జరగాలని!

తనువు తహతహలాడుతూ తొందరపెడ్తోంది ఏదో కావాలని!!

మనస్సు మారాం చేస్తూ సతాయిస్తోంది ఏదో చెయ్యాలని!!!

ఏం చెయ్యాలో తెలియక, ఏం చెయ్యలేక ఉక్కిరి బిక్కిరవుతూ ఇన్నాళ్ళూ 'ఆ దాహం' గురించి వెంపర్లాడే వాళ్ళను ఇన్‌డైరెక్టుగా తిట్టిన తను వాళ్ళనలా తిట్టినందుకు డైరెక్టుగా తెగ బాధపడిపోతూ లెంపలేసుకున్నాడు.

మంచమ్మీద అటు ఇటు దొర్లుతున్నాడన్న మాటేగాని నిన్నరాత్రి జరిగిన సంఘటన ఇంకా తన కళ్ళముందు కదలాడుతున్నట్లుంటే సిగ్గుతో కూడిన భయంతో బోర్లాపడుకుని కళ్ళు మూసుకున్నాడు. అయినా కూడా ఆ దృశ్యం తన కళ్ళ ముందు నుంచి కనుమరుగు కాక మరింత కలవరపెడ్తోంది.

ఆమడదూరంలో ఉన్న అమ్మాయిల్ని చూస్తేనే సిగ్గుతో తలదించుకుపోయే మురళి ఆషాఢ భూతాన్నించి తప్పించుకోలేక తప్పదన్నట్లు 'ఆ దాహం' తీర్చుకోవడానికి 'వేట'కు బయలుదేరాడు.

కాని - దురదృష్టవశాత్తు మురళి వలపు చూపులకి ఎవరూ చిక్కలేదు.

ఆ రోజుకి వేటను విరమించు

కుందామనుకున్న సమయంలో మురళి ఉద్దేశాన్ని ఇట్టే పసిగట్టిన ఓ రిక్షావాలా దగ్గరలోనేవున్న గుడిసెలోకి తీసుకుపోయాడు మురళిని.

ఆమెను చూసిన మురళి ఆశ్చర్యానందాలతో స్టన్నయిపోయాడు. తను ఏరి కోరి పెళ్ళి చేసుకున్న తన భార్య - 'కవిత' కన్నా ఎంతో అందంగా ఉంది. క్షణంపాటు రెప్పవాల్చకుండా ఆమె వైపు అలా చూస్తుండిపోయాడు.

తెల్లని, పల్చని, ట్రాన్స్‌ఫరెంటు నైటీలోంచి తొంగిచూస్తున్న ఆమె బిగుసడలని బరువైన ఉరోజాలు ఉచ్ఛ్వాస నిశ్వాసాల సవ్వడితో ఆటుపోటుల అల్లరి గోదారి ఉత్తుంగ తరంగాల్లా తనను రారమ్మన్నట్లు ఊరిస్తూ ఎదమీద ఎగిరిపడ్తూ రెచ్చగొడ్తున్నట్లనిపించి కాస్త ముందుకు వెళ్ళాడు.

"మీరా?... రండి!" ఎంతో మర్యాదగా లోనికాహ్వానిస్తూ నవ్వుతూ అందామె.


"మీకు నేను ముందే తెలుసా?" ఆశ్చర్యంతో అడిగాడు మురళి.

తెలుసన్నట్లుగా తలూపుతూ "మీరు ఆషాఢం అల్లుడనుకుంటాను?" అందామె మురళి ముఖంలోని భావాలు చదివేస్తూ. ఆశ్చర్యంతో మురళి అవాక్కయ్యాడు. తనేమో పుస్తకాలు చదివి పాఠాలు చెప్తే ఆమె ఏకంగా ముఖం చూసి పాఠాలు చెప్పేస్తోంది. అక్కడ్నుంచి తొందరగా బయటపడాలనే ఉద్దేశంతో ఆమెకు మరికాస్త దగ్గరగా వచ్చి "మీకెలా తెల్సండి నేను?" అడిగాడామెను అనుమానంగా చూస్తూ.

"ఈరోజు ఉదయం జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా 'దాని' గురించి ఏర్పాటు చేసిన 'సదవగాహన సభ'లో మీరిచ్చిన ఉపన్యాసం విన్నానండి మాస్టారు!" అందామె ఏదో ఆలోచిస్తూ.

## చిన్న విషయానికి కూడానా?

60ఏళ్ళ వయస్సులో కూడా మంచి డిమాండ్‌లో ఉన్న సూపర్‌స్టార్ అమితాబ్ వయస్సు పెరిగినా ఇంకా చిన్న పిల్ల చేష్టలు పోలేదంటున్నారు. మధుర్‌బండార్‌కర్ సినిమా 'పోలీస్ ఫోర్స్'లో తొలుత నటిస్తానని చెప్పి, ఆ తరువాత తప్పుకున్నాడట. ఇంతకీ కారణం ఏమిటంటే, మధుర్‌బండార్‌కర్‌ను ఎబిసిఎల్ చిత్రానికి దర్శకత్వం వహించమని అడిగితే ఇంతవరకూ ఏ విషయంలో ఆలోచించుకొని చెప్పలేదట. దీనితో బిగ్ బి అమితాబ్ ఆ చిత్రాన్ని వదులుకున్నాడు. ఈ వయస్సులో అమితాబ్‌కు ఇది తగునా అని బాలీవుడ్ ప్రముఖులు ముక్కుమీద వేలేసుకున్నారట.



మురళి గుండెల్లోపల ఎవరో రిమోట్‌తో బాంబు పేల్చినట్లనిపించింది.

"అయినా మీలాగే ఏదో చెయ్యాలని, ఏదేదో చెయ్యమని పాఠాలు చెప్పినా ఇక్కడికొచ్చేసరికి - అన్నీ మర్చిపోయి హాయిగా ఇంటికెళ్ళిపోతారందరూ..." అందామె ఎంతటివారైనా కాంతాదాసులే అన్నట్లుగా అతని వైపు సూటిగా చూస్తూ.

"అందరూ అంటే?" మురళికేదో అనుమానం రాగా అడిగాడు.

"మీలా నాకోసం వచ్చేవారు."

"...."

"మీ ఉపన్యాసం నన్నెంతగా కదిలించిందంటే - ఇక ఈరోజు నుండి 'ఈపని' మానేయాలనుకున్నానండి! స్వయంగా మీరే 'ఈపని కోసమొస్తే' 'కానిపని' అని ఎలా అనగలనండి మాస్టారు? ఈరోజుకి మాత్రం 'మీపని' కానిదే 'ఆపని' నాకు 'కానిపని' కానే కాదండి!" అందామె గోడమీద అంటించివున్న పోస్టర్ని తిలకిస్తూ తప్పని పరిస్థితుల్లో ఆ పని చెయ్యడానికి ఒప్పుకున్న దానిలా ముఖం పెట్టి.

ఆ పోస్టర్ని చూసిన మురళికి గుండాగినంత పనైంది. తానే స్వయంగా వాటిని ఈరోజు సభలో చాలామందికి పంచిపెట్టాడు. పైగా ఆ పోస్టరులో అందంగా ముద్రించబడి ఎందరి హృదయాల్లోనో కలకలం రేపిన 'కవిత' తన సృష్టి. తన సృజనాత్మకతకు అద్దం పట్టిన ఆ కవితను మళ్ళీ చదివిన మురళికి అంతా అయోమయంగా ఉంది. ముందుకి ప్రొసీడై 'ఆ దాహం' తీర్చుకోవాలా? వెనక్కి గెట్‌లాస్టయి విరహంతో వేగిపోవాలా?

"ఇప్పుడవన్నీ ఎందుకులెండి!... నౌ ఇట్స్ మిడ్‌నైట్... డోంట్ కిల్ ద టైమ్ విత్ వోన్లీ చిట్‌చాట్... కమాన్!... లెటజ్ గోటుది ఎండాఫ్‌ది పారడైజ్" అంటూ అతన్ని తొందరపెట్టిందామె.

"మీరు ఎడ్యుకేటెడా?" ఆశ్చర్యంతో అడిగాడు మురళి.


"నో!"

"మరి... ఇంగ్లీషులో" ఆగిపోయాడు తడబడుతూ.

"ఓహో అదా?.... ఫాస్ట్‌లో నన్నో తెల్లదొర 'బ్లాకు'లో భరిస్తున్న రోజుల్లో ఇంగ్లీషు నేర్పాడు దొర!"

"ఇప్పుడు భరించలేక వెళ్ళిపోయాడా?" వెటకారంగా అడిగాడు మురళి.

"కాదండి! ... నన్ను 'బ్లాకు'లో భరించిన ఆయన జీవితం 'బ్లాంకు'గా మారడానికి సిద్ధంగా ఉందండి!" కన్నీళ్ళు చెక్కిలి మీద జారుతుండగా అందామె.





## ఊపిరి పీల్చుకున్న ఉదయ్

'నీ స్నేహం' సినిమా హిట్ కావడంతో ఉదయ్ ఊపిరి పీల్చుకున్నాడు. కెరీర్ ప్రారంభంలో హ్యాట్రిక్ ఇచ్చిన ఉదయ్‌కిరణ్ ఆ తరువాత వరుసగా ఫ్లాప్‌లు ఇవ్వడంతో హ్యాట్రిక్ ఫ్లాప్స్‌కు ప్రయత్నిస్తున్నాడేమోనని కామెంట్స్ వచ్చాయి. అయితే 'నీస్నేహం' హిట్ అవడంతో ఇప్పుడు ఉదయ్ మంచి హుషారుగా ఉన్నాడు. లేటెస్ట్ మోడల్ పెజారో స్పోర్ట్స్ కారు కూడా కొన్నాడు.

"అంటే?"

"ఆయన్కి 'అ... అది' వచ్చిందంట!" అంటూ గోడమీది పోస్టర్ని చూపిస్తూ అతన్ని చూసింది.

బ్రహ్మ బొమ్మను సృష్టిస్తున్నప్పుడు తలొంచుకున్నా పర్వాలేదు గాని ప్రాణం పోశాక మాత్రం ఆ బొమ్మ ముందు తలొంచుకునే పరిస్థితి రాగూడదన్నట్లుగా ఉందా చూపు.

ఆ పోస్టరులో 'ఎయిడ్స్' పై సూటిగా ఎక్కుపెట్టి ఉంచిన బాణంలా సృష్టించబడిన 'కవిత' తనకు ఊపిరి పోసిన మాస్టార్ని చూడలేక ఫెనుగాలికి గిలగిల కొట్టుకుంటూ సిగ్గుతో నేలమీద పడి తలదాచుకోవడానికి మంచం క్రిందకు పోతుంటే తల దించుకుని బయటకు నడిచాడు తన 'కవిత'కు అన్యాయం చేయలేక - ఆమెకు మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ.

నిన్న జరిగిన సంఘటన ఒకసారి తన కళ్ళముందు సినిమాలా కదిలేటప్పటికి ముచ్చెమటలు పోశాయి మురళికి. ప్రక్కనే ఉన్న వాటర్ బాటిల్ ఎత్తి పట్టుకుని గడగడ నీళ్ళు తాగేశాడు.

అప్పటివరకు మురళిని కనికరించని నిద్రాదేవి అతని పరిస్థితిని చూసి జాలిపడి సాదరంగా ఆహ్వానిస్తుండగా మెల్లగా నిద్రాదేవి ఒడిలోకి జారిపోయాడు.

* * *

వయస్సు వేడికి యవ్వన కలశములోని వలపు కోరికలు తుకతుకలాడుతూ తన 'ఏకపత్నీవ్రతానికి' భంగం వాటిల్ల జేస్తుండగా మళ్ళీ వేట ప్రారంభించాలనే కుతూహలం కల్గింది మురళికి.

ఈసారి ఎంతో ధైర్యాన్ని కూడ దీసుకుని బయలుదేరాడు మురళి. మనస్సు స్థిమితంగా లేదు. ఏవేవో పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తూ నడుస్తున్నాడు. అసలు ఆషాఢమాసంలో అల్లుళ్ళందరూ తనలాగానే అగచాట్లకు గురౌతుంటారా?... ఎదురుపడే ఆషాఢ భూతం దారి మళ్ళించి తనకు లైన్ క్లియర్ చేసుకుంటారా?... లేక వేరే రూట్లో... ఏమో! తనకంతా అయోమయంగా ఉంది. కసితీరా ఆషాఢ భూతాన్ని తిట్టుకుంటుండగా అదృష్టవశాత్తు మురళికి మళ్ళీ ఎదురయ్యాడు మొన్నటి రిక్షావాలా.

"ఏదైనా కొత్త పిట్ట దగ్గరకు తీసుకుపొమ్మంటారా సార్?" ఏదో మామూలు విషయం అడిగినట్లుగా అడిగాడు రిక్షావాలా.

"ఊ!"

"అయితే రిక్షా ఎక్కండి సార్!"

మురళి ఈసారి మూతి బిగించి మాట్లాడకుండా ఊరుకోలేదు.

"అమ్మాయి క్లాస్‌గా ఉండాలి!" చెప్పాడు తన టేస్టును తెల్పుతూ.

"అలాగే సార్!" అన్నాడు రిక్షావాలా అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా.

"గుడిసెల్లోకా?" అపనమ్మకంగా చూస్తూ అడిగాడు మురళి.

"కాదు సార్!" నమ్మ బలికాడు రిక్షావాలా.

"అయితే పద!" ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా రిక్షా ఎక్కి కూర్చున్నాడు మురళి.

రిక్షావాలా సరిగ్గా ఒక పాడుపడిన డాబా ఇంటి ముందాపాడు రిక్షాని. లోపలికెళ్ళి ఏవో మాట్లాడి వచ్చాడు. మురళిని లోపలికి పంపించి కూర్చున్నాడు. ఈ సారైనా "కేసు" ఫెయిల్యూర్ కాకుండా ముందు జాగ్రత్తతో.

లోనికెళ్ళిన మురళి తను వచ్చినట్లుగా మెల్లగా దగ్గాడు. అర్ధనగ్నంగా ఉన్న వక్షద్వయం మధ్యగా 'ఇంటూ ఆకారంలో ఉంచిన తన రెండు చేతుల్ని సుతారంగా తీస్తూ మెల్లగా ఇటు వైపుకు తిరిగిన ఆమె మురళిని చూచిందో లేదో చటుక్కున దుప్పటితో ముఖం కన్పడకుండా కప్పేసుకుంది. ఆ అమ్మాయిని చూసిన మురళి గతుక్కుమన్నాడు.

ఆమె ఎవరో కాదు.. తన భార్య.. కవిత!

ఎంతో మంచివాడు భర్తగా లభించాడని మురిసిపోయిన తన అందాలరాసి!!

కట్నం తీసుకోలేదని తన గురించి నల్గురిలో సగర్వంగా చెప్పుకున్న తన సుగుణాల రాసి!!!

అంతే... మురళి కుప్పలా కూలిపోయాడు.

* * *

తెలివొచ్చి చూసేసరికి ఏముంది? తను ఎప్పటిలా తన మంచమ్మీదే పడుకుని ఉన్నాడు మురళి. ఇంకా ఏదో అనుమానం పీకుతుంటే గిళ్ళుకుని, కళ్ళు నలుపుకుని మరీ చూశాడు.

తనకెంత భయంకరమైన పీడకల వచ్చిందో తెలుసుకున్న మురళి ఘొల్లుమని ఏడ్వలేక భళ్ళుమని నవ్వేశాడు.

అంతే! అప్పట్నుండి మామూలుగానే కాదు... నిద్దట్లో కూడా పిట్టల్ని (అదే అమ్మాయిల్ని) వేటాడాలనే కోరికను చంపేసుకున్న మురళి - ఆషాఢ భూతాన్ని తన ఎద గది నుండి శాశ్వతంగా తరిమేశాడు. ✻

